మహానంది మండలంలో రెండవ రోజు

216 నామినేషన్ల దాఖలు

మహానంది,పల్లె వెలుగు మహానంది మండలంలో రెండవ విడత 13 గ్రామ పంచాయతీలకు 216 నామినేషన్ల దాఖలు అయినట్లు ఎంపీడీవో మహమ్మద్ దౌల తెలిపారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ జోరుగా సాగింది.మండలంలోని సర్పంచ్ స్థానాలకు 43, వార్డు సభ్యుల స్థానాలకు173 నామినేషన్లు వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలోని నామినేషన్ కేంద్రాలను సీఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ ఐ ఎల్.శివాంజల్ పర్యవేక్షించారు.







బండి ఆత్మకూరు ఎంపీపీగా షాహిదా ప్రమాణ స్వీకారం

బండి ఆత్మకూరు, పల్లె వెలుగు నవంబర్ 19 బండి ఆత్మకూరు మండల పరిషత్‌లో నూతన ప్రజాప్రతినిధులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు మండల పరిషత్ ఎంపీపీ గా షేక్ సాహిద, వైస్ ఎంపీపీగా టీడీపీకి చెందిన బైరెడ్డి లక్ష్మిరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం 14 మంది నూతన ఎంపీటీసీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. దీంతో మండల పరిషత్‌లో కొత్త రాజకీయ సమీకరణాలకు తెరలేచింది.



టీడీపీ తరఫున గొడుగు ఓబులేసు (భోజనం), బైరెడ్డి లక్ష్మిరెడ్డి (బండి ఆత్మకూరు-1), బైరెడ్డి లక్ష్మీదేవి (బండి ఆత్మకూరు-2), దేరెడ్డి నాగలక్ష్మమ్మ (యర్రగుంట్ల), షేక్ షాహిదా (లింగాపురం), మద్దినేని శివుడు (చిన్నదేవలాపురం), దాసరి మనీషా (సింగవరం), బండి శ్రీనివాసులు (ఈర్నపాడు) ఎంపీటీసీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. వైసీపీ తరఫున పెద్దదేవలాపురం నుంచి రమావత్ రామ గణేష్ నాయక్, సంత జూటూరు నుంచి పెద్దినేని శ్రీలత, ఏ.కోడూరు నుంచి మిడుతూరి సౌదామిని, బి.కోడూరు నుంచి దేరెడ్డి విశ్వనాథరెడ్డి, పార్నపల్లి నుంచి గోద సుబ్బలక్ష్మమ్మ,, కడమలకాల్వ నుంచి మద్దిగారి రమణమ్మ వైసీపీ పార్టీ ఎంపిటిసి లు గా ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా టీడీపీ ఎంపీటీసీలు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, పార్టీ నాయకత్వ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపుతామని తెలిపారు.

-మరోవైపు వైసీపీ ఎంపీటీసీలు ప్రతిపక్ష పాత్రను బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై గళమెత్తడంతో పాటు ప్రజలకు రావాల్సిన అభివృద్ధి నిధులు, సంక్షేమ ఫలాల కోసం పోరాడుతామని తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, పారిశుధ్యం వంటి సమస్యలను మండల పరిషత్ సమావేశాల్లో ప్రస్తావించి అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజల హక్కుల సాధన కోసం అవసరమైన సందర్భాల్లో అధికార పక్షాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

మొత్తంగా అధికార పక్షానికి చెందిన టీడీపీ సభ్యులు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై దృష్టి సారిస్తామని చెబుతుండగా, ప్రతిపక్ష వైసీపీ సభ్యులు ప్రజా సమస్యలపై పోరాటమే తమ ప్రధాన బాధ్యతగా ప్రకటించారు.

మహానంది మండల

అధ్యక్షులుగా బుడ్డారెడ్డి శ్రీనివాస రెడ్డి

మహానంది, పల్లె వెలుగు మహానంది మండల పరిషత్ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీకి చెందిన గాజులపల్లె-1 ఎంపీటీసీ బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షురాలుగా తిమ్మాపురం-1 ఎంపీటీసీ ఉల్లి మధుమణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మహానంది మండలం తిమ్మాపురం ఎంపీడీవో కార్యాల యంలో జిల్లా స్వర్ణగ్రామ, వార్డు అధికారిణి లలితా బాయి ఎన్నికల నిబంధనల ప్రకారం ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన మరో ఐదు మంది ఎంపీటీసీల్లో బుక్కాపురం బుడ్డారెడ్డి యశస్విని, తిమ్మాపురం-2 నందిమల్ల వెంకట సుబ్బమ్మ, బొల్లవరం షేక్ నిమ్మచెట్ల మదార్ వలి, మసీదుపురం ఆవుల సుబ్బలక్ష్మమ్మ, సీతారామాపురం పెరుమాళ్ల శివకేశవరావులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల, డిప్యూటీ ఎంపీడీవో భార్గవి లత,ఎంఈవో రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



బండి ఆత్మకూరు మండలంలో రెండో రోజు

83 మంది నామినేషన్లు

వార్డులకు 224 అభ్యర్థులు నామినేషన్లు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు నవంబర్ 19 : బండి ఆత్మకూర్ మండలంలో సర్పంచ్ పదవులకు రెండో రోజు 83 మంది నామినేషన్లు దాఖలు చేసినట్టు ఆర్వో ఎంపిడిఓ గాయత్రీ గురువారం రాత్రి తెలిపారు. వార్డులకు 224 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు తెలిపారు.గురువారం ఏ కోడూరు 9 , బి కోడూరు 3 , బండి ఆత్మకూరు 7, భోజనం 2 చిన్నదేలాపురం 4, ఈర్నపాడు 4, లింగాపురం 4 , జి సి పాలెం 1, కడమలకాల్వ 5 , కాకనూరు 3, నారాయణపురం 3 ,పరమటూరు 3, పార్నపల్లి 5 ,పెద్దవలాపురం 7, రామాపురం 1, సంత జూటూరు 5,సింగవరం 5, సోమయాజులపల్లి 3, వెంగళరెడ్డి పేట 2 ,యర్రగుంట్ల 7 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

సీతారామపురంలో చోరీ



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం సీతారామాపురం గ్రామంలో చోరీ జరిగినట్లు ఎస్ఐ ఎల్.శివాంజల్ పేర్కొన్నారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. సీతారామపురం గ్రామానికి చెందిన పెరుమాళ్ళ ప్రమీల అనే మహిళ ఇంట్లోని ట్రంకు పెట్టెను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకొని వెళ్లారన్నారు. ఆ ట్రంకు పెట్టేలో రూ.50 వేల నగదుతో పాటు లక్ష రూపాయలు విలువ చేసే పాత బంగారు నగలు ఉన్నట్లు పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామన్నారు.

వసతి గదుల నిర్మాణానికి రూ.10 లక్షల విరాళం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా



నిర్మిస్తున్న నందీశ్వర సదనంలో ఒక డీలక్స్ గది నిర్మాణానికి భక్తులు విరాళం అందజేసినట్లు ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుక్క మల్లయ్య భార్య సుబ్బమ్మ,కుటుంబ సభ్యులు రూ.10 లక్షలు ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. మొదటి విడతగా రూ.1 లక్ష అందజేశారన్నారు.దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో మధు పాల్గొన్నారు